విద్య, వైద్యానికి సర్కారు ప్రాధాన్యం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రఘునాథపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలు, పీహెచ్ తనిఖీ

పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి జూలై 9 : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెల్టి మోడల్ స్కూల్, ఖిలాషాపురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పని తీరు, హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో ఉండాలని, ప్రసవాల సంఖ్య పెంచి తల్లీ బిడ్డలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ప్రైవేట్‌కు దీటుగా బోధన అందించాలి

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉపాధ్యాయులను కోరారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వార్డెన్ అలసత్వం సహిస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు దురుసుగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. ఈ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు తెలిసిందని, దీని నివారణకు కృషి చేయాలని శ్రీహరి కోరారు. దీనిపై స్పందించిన సీఐ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సై నరేశ్ గంజాయి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీఈవో రాము, తహసీల్దార్ యుగెంధర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో వృకోధర్‌రెడ్డి, పీఆర్ డీఈ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, మణికంఠ, మారుజోడు రాంబాబు, సొసైటీ చైర్మన్లు గంగిడి నర్సింహారెడ్డి, సీహెచ్ రవీందర్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, గాదె మహేందర్‌రెడ్డి, మేకల నరేందర్, లోనె శ్రవణ్‌కుమార్, తాటికొండ వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

నర్మెటలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

నర్మెట, జూలై 9 : మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆయన విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ ఇంటింటా మొక్కలు నాటేందుకు తల్లిదండ్రులతో కలిసి తమవంతు బాధ్యత నిర్వర్తించాలని విద్యార్థులకు సూచించారు. పర్యవరాణాన్ని పరిరక్షిస్తేనే వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. హాస్టల్, పాఠశాలలో ఏమైనా సమస్యలుంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్, ఎంపీడీవో అరవింద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, ఏపీవో రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : గ్రామాల్లో నిర్వహిస్తున్న వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కొడవటూరు జడ్పీఎస్ఎస్ పాఠశాలలోన నిర్వహించిన వనమహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏపీవో కృష్ణ, ఏఈ హేమంత్, నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, హెచ్ఎం అరుంధతి, పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య, టీఏ స్వామి, భాను, ఫీల్డ్ అసిస్టెంట్ మినలాపురం అశోక్, వీవోఏ గంగం వాణి పాల్గొన్నారు.

మహిళ ను దూషించిన తండ్రీ కొడుకుకు రిమాండ్

రఘునాథపల్లి, జూలై 9: మహిళను దూషించడంతో పాటుపై ఆమెపై చేయి చేసుకున్న తండ్రీ, కొడుకుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్దికి చెందిన చిలుముల రత్నాకర్ అతడి కుటుంబ సభ్యులు ఇదే గ్రామానికి చెందిన పసునూరి రాజు కుటుంబ సభ్యులకు సోమవారం రాత్రి గొడవ జరిగింది. రాజు భార్యను చిలుముల రత్నాకర్, అతడి కుమారుడు తరుణ్ దూషించడంతోపాటు చేయి చేసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదుపై మంగళవారం పోలీసులు విచారణ జరిపారు. రాజు భార్యపై దాడికి పాల్పడిన చిలుముల రత్నాకర్, తరుణ్‌పై కేసు నమోదు చేశారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఆలయ భూమి పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం

బజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ నాయకుల ఆరోపణ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 9 : డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆరోపించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. సర్వే నంబర్ 641లో ఎకరం 29 గుంటల ఆలయ భూమి ఉండగా, ఇందులో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు జరిగాయని తెలిపారు. దీనిపై గతంలో ఆర్డీవో, తహసీల్దార్ దృష్టికి తీసుకరగా సర్వే చేసి ఆక్రమణకు గురైన భూమి వరకు హద్దులు పెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తుత ఆర్డీవో డీఎస్ వెంకన్న దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఆక్రమణలు లేకుండా చూడాలని తాము కోరగా ఆర్డీవో ఆదేశాల మేరకు తహసీల్దార్, తిరుమలనాథస్వామి ఆలయ ఈవో వంశీతో కలిసి శనివారం దేవాలయ భూమిని పరిశీలించి ఆక్రమణలు జరగలేదని తెలిపారని వివరించారు. ఆక్రమణదారులతో వీరు లోపాయకారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. తహసీల్దార్ ఇచ్చిన వివరణపై మంగళవారం ఆర్డీవో డీఎస్ వెంకన్న దృష్టికి తీసుకెళ్లగా ఏడీతో సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కూరోజు సదానందచారి, అందె వేణు, బజరంగ్‌దళ్ జిల్లా కో కన్వీనర్ గుర్రం అరవింద, నాయకులు కుమారస్వామి పాల్గొన్నారు.

టీ-పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా కనకం రమేశ్

కనకం రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 9 : బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేశ్‌ను టీ-పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు లీగల్ సెల్ చైర్మన్ పొన్న అశోక్‌గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కనకం రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరతో పాటు నియోజకవర్గ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

- అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి
- శిక్షణ ముగింపులో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, జూలై 9 (నమస్తే తెలంగాణ) : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించి నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ముగింపు సందర్భంగా మంగళవారం జరిగిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య పా ఠ్యాంశంలోని కరికులం మార్పులకు సంబంధించిన ప్రియదర్శిని కరదీపికను పిల్లలకు బోధించాలని సూచించారు. జిల్లాలోని 674 అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లకు 19 బ్యాచ్‌లుగా శిక్షణ పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. పిల్లల్లో మేధో, శారీరక, సృజనాత్మక, సాంఘిక అభివృద్ధి అంశాలను బోధించాలని సూచించారు. ఆట పాటలతో కథలు, అంకెలు, ఆంగ్ల అక్షరాలు, గణిత భావనలు వయస్సు వారీగా ఎలా బోధించాలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువు తూచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పోషణ లోపం లేకుండా వారి ఆరోగ్యస్థితిని మెరుగుపర్చాలన్నారు. పిల్లల నమోదు శాతం పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా టీచర్లు ప్రతినెల గ్రోత్ మానిటరింగ్, ఆరోగ్యలక్ష్మి, పూర్వ ప్రాథమిక విద్య అందించాలని కలెక్టర్ సూచించారు.

వనమహోత్సవ లక్ష్యాన్ని అధిగమిస్తాం : వీసీలో కలెక్టర్

వనమహోత్సవ లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా సాధిస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వన మహోత్సవం, మహిళాశక్తి, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల, మైక్రో ఎంటర్ ప్రైజెస్, ప్రజాపాలనలో చేపట్టిన పథకాల అమలు, ఫెర్టిలైజర్స్, ధరణి, బదిలీలు వంటి 17అంశాలపై కలెక్టర్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ మహిళాశక్తి పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ముందస్తుగా సెర్ప్ మహిళలతో, బ్యాంకర్లతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశామని, 460 వీవోల్లో ప్రతి ఒక్కరికి 25 యూనిట్స్ ఎంపికకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మీ సేవ కేంద్రాలు, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, క్యాంటీన్ల ఏర్పాటు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌ను వినియోగించుకోవాలి

షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెండో విడుతలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌లో 1, 5 తరగతులకు లాటరీ పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. 5వ తరగతిలో 32సీట్లు ఉండగా 18మంది దరఖాస్తులు స్వీకరించి ఇందులో ఐదింటిని తిరస్కరించారు. ఖాళీ సీట్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒకటో తరగతిలో 19సీట్లు ఉండగా 51దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 46 అర్హత పొందాయన్నారు. 19సీట్లలో ఆరుగురు బాలికలకు మహిళా రిజర్వేషన్‌లో సీట్లు కేటాయించగా, మిగతా 13జనరల్ సీట్లకుగాను బాల బాలికలను లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. అదనంగా మరో ముగ్గురిని రిజర్వు కేటగిరీలో ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి పాల్గొన్నారు.

లక్కీడ్రాలో మాట్లాడుతున్న కలెక్టర్

రోడ్డుకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను తొలగించిన అధికారులు

జనగామ రూరల్, జూలై 9 : రహదారిపైనే మురుగు నీరు శీర్షికన నమస్తే తెలంగాణలో ఈనెల 8న కథనం రావడంతో అధికారులు స్పందించారు. మంగళవారం మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్‌లో పీహెచ్‌సీ వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి శుభ్రం చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వానకాలం, యాసంగి లక్ష్యాలను పూర్తి చేయాలి

జనగామ, జూలై 9 (నమస్తే తెలంగాణ) : 2023-24 సంవత్సరంలో నిర్దేశించిన వానకాలం, యాసంగి లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా రైస్‌మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 వానకాలం సీజన్‌లో 80 వేల 864 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అయిందన్నారు. ఇందుకుగాను 69 శాతం బియ్యం డెలివరీ చేశారని తెలిపారు. యాసంగి 1,27,089 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతికి 19 శాతం బియ్యం డెలివరీ చేశారని, మిగతా లక్ష్యాన్ని సత్వరమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎఫ్‌సీఐ డీఎం ప్రకరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారిని రోజారాణి, సివిల్ సప్లై డీఎం ప్రసాద్, డీటీ శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు పజ్జూరి జయహరి, బెల్లె వెంకన్న పాల్గొన్నారు.

అప్పిరెడ్డిపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

బస్సును ప్రారంభిస్తున్న గడ్డం సమ్మయ్య

దేవరుప్పుల, జూలై 9: మండలంలోని అప్పిరెడ్డిపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య కృషితో మంగళవారం ఆర్టీసీ అధికారులు బస్సును ప్రారంభించారు. ఇక్కడి నుంచి నిత్యం విద్యార్థులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు. ఉపాధ్యాయులు పాఠశాలకు రావాలంటే బస్సు సౌకర్యంలేక ఇబ్బందులు పడేవారు. విషయాన్ని గడ్డం సమ్మయ్య ఇటీవల జనగామ డిపో మేనేజర్ జోత్స్నను కలిసి విజ్ఞప్తి చేయడంతో ఆమె సానుకూలంగా స్పందించారు. ప్రతిరోజు ఉదయం, సాయం త్రం అప్పిరెడ్డిపల్లికి బస్సు సౌకర్యం కల్పించగా సమ్మయ్య మంగళవారం బస్సు సర్వీసును ప్రారంభించారు. కార్యక్రమంలో డిపో ప్రతినిధి బాల్‌శౌరెడ్డి, మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, బీజేపీ మండల నాయకులు బాగాల నవీన్‌రెడ్డి, అశోక్, శ్రీను, యాకయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

పంట సాయం అందించాలని రైతుల నిరసన

జనగామ రూరల్, జూలై 9 : ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలపై హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నదని రైతు సంఘం నాయకులు విమర్శించారు. రైతుభరోసా పథకంలో తక్షణమే పంట సాయం అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామలోని తహసిల్ ఆఫీస్ ఎదుట నిర్వహించిన నిరసనలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ మాట్లాడారు. వానకాలం సీజన్‌లో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. నాయకులు బూడిద గోపి, అజ్మీర సురేశ్‌నాయక్, ఉర్సుల కుమార్, రామచొక్కం, కోయిలకారు గడ్డం శివ, నాగరాజు, తాండ్ర ఆనందం, కర్రె రాములు, బీరయ్య, గట్టయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

జలమయమైన బాణాపురం బీటీ రోడ్డు

- సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

బీటీ రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

జనగామ, జూలై 9 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని బాణాపురం కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలు పడి వర్షం నీటితో చెరువును తలపిస్తున్నదని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. సోమవారం 5వ వార్డులోని బాణాపురంలో గుంతలు పడిన రోడ్డుపై నిరసన తెలిపారు. వర్షాకాలం వస్తే పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారి ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు నాసిరకంగా ఉంటున్నా కాంట్రాక్టర్‌పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. పట్టణంలోని అంతర్గత రోడ్లలో డ్రైనేజీ లేక మురుగునీరు ఇళ్ల చుట్టూ చేరి దోమల బెడత నెలకొందన్నారు. దోమల నివారణకు లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని అధికారులు చెబుతున్నా ఆచరణలో కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజేందర్, లింగం, వసంత, పద్మ, రజిత, కుమారి, మమత, గౌసి యా, నాజియా పాల్గొన్నారు.

వివరణ కోరకుండానే ఫర్నిచర్ ధ్వంసం

ఏబీవీపీ తీరుపై సెయింట్ మేరీస్ పాఠశాల డైరెక్టర్

జనగామ, జూలై 9 (నమస్తే తెలంగాణ) : హాస్టల్ విద్యార్థిని ఔటింగ్‌కు ఎందుకు అనుమతించడం లేదనే అంశంలో పాఠశాల యాజమాన్యం వివరణ కోరకుండానే ఏబీవీపీ విద్యార్థులు ఫర్నిచర్, పూలకుండీలను ధ్వంసం చేశారని సెయింట్ మేరీస్ పాఠశాల డైరెక్టర్ తుమ్మ ఉదయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాల హెడ్మాస్టర్ జైమాన్ థామస్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దకందుకూరుకు చెందిన జోగు అజయ్ తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడని తెలిపారు. అతడి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 6న తల్లిదండ్రులు పాఠశాల నుంచి ఔటింగ్ తీసుకెళ్లారని వివరించారు. అజయ్ మద్యం సేవించి ఉన్న తన తండ్రి, మామను వెంట బెట్టుకుని పాఠశాలకు వచ్చారని తెలిపారు.తాము లోపలికి వస్తామని తమ బంధువుల అబ్బాయి కూడా ఇక్కడే చదువుతున్నాడని అతడిని బయటకు పంపాలంటూ పాఠశాల గేటు ఎదుట హాస్టల్ వార్డెన్‌తో గొడవకు దిగారని తెలిపారు. మరుసటి రోజు విద్యార్థి తల్లిదండ్రులు చెప్పింది నమ్మి పాఠశాల యజమాన్యం వివరణ కోరకుండా ఏబీవీపీ నాయకులు వచ్చి పాఠశాల ఫర్నిచర్, పూలమొక్కల కుండీలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

జఫర్‌గఢ్, జూలై 9 ; మండల కేంద్రానికి చెందిన ఈరబత్తిన కాంతం ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, మాజీ సర్పంచ్ మోహన్‌రావు, నాయకులు తాటికాయల రాజేందర్, మంచాల అనిల్, కుల్లా రాజు, ఇల్లందుల మొగిలి, జ్యోతి యాకయ్య, ఇల్లి శివరాజు, మధుబాబు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

జఫర్‌గఢ్, జూలై 9 : మండలంలోని కూనూరుకు చెందిన యాట కొమురమ్మ(70) చికిత్స నిమిత్తం పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం.. యాట కొమురమ్మ ఈ నెల 1న తన ఇంట్లో ఉండగా, వరంగల్‌కు చెందిన ప్రవీణ్ ఇటుకతో దాడి చేశాడు. దీంతో కొమురమ్మ తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని ఎస్సై రవి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బుగులు వేంకటేశ్వరుడికి భక్తుల పూజలు

చిల్పూరు, జూలై 9 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం అష్టాదశ పాద పద్మారాధన పూజలు నిర్వహించారు. స్వామి వారికి తిరుపతిలో జరిగినట్లుగా 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పాద పద్మారాధన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి-శంకరలక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

సీత్లా భవానీ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న మహిళలు

పాలకుర్తి, జూలై 9: మండలంలోని గిరిజన తండాల్లో మంగళవారం సిత్లా భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. బమ్మెర శివారు దుబ్బతండాలో గిరిజన మహిళలు భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. అమ్మవారికి నైవేద్యం, గుగ్గిళ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరిగాని కుమార్‌స్వామి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు లకావత్ రవికుమార్ మాట్లాడా రు. దేశ, విదేశాల్లోనూ సిత్లా యాడి పండుగ ను ఘనంగా నిర్వహిస్తారన్నారు. పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి పీఏ విజయేందర్‌రెడ్డి, గిరిజన నాయకులు లకావత్ హద్దిరామ్‌నాయక్, ధరావత్ తిరుపతి, బానోత్ అనిల్‌కుమార్, నునావత్ బాలు, ధరావత్ జోహర్‌లాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అహల్య

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 9 : నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో వసతులు పెంచి రోగులకు మెరుగైన వైద్య సేవ లందించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండీ షబనా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సమస్యలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేరుకే 30 పడకల ఆసుపత్రి అని, ఇందులో పది బెడ్లు మాత్రమే ఉన్నాయన్నారు. ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినా వసతులు కల్పించలేదన్నారు. ఎక్స్‌రే, ఈసీజీ, స్కానింగ్ మిషన్లు లేవన్నారు. ఇందులో నార్మల్ డెలివరీలు తప్ప, ఆపరేషన్ చేసేందుకు సౌకర్యాలు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో జనగామ, వరంగల్‌లోని దవాఖానలకు పంపుతున్నారని ఆరోపించారు. దవాఖానలో వసతులు కల్పించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు దైద రాములమ్మ, సంపత్, విజయ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పలువురి పరామర్శ

నివాళులర్పిస్తున్న లలితాదేవీ శ్యామ్‌కుమార్‌రెడ్డి

చిల్పూరు, జూలై 9 : మండలంలోని రాజవరానికి చెందిన ఆదర్శ రైతు పుల్లారెడ్డి తల్లి వెంకటమ్మ(85) మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మారెపల్లి లలితాదేవి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మారెపల్లి శ్యామ్‌కుమార్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,పాగాల భగవాన్‌రెడ్డి, మారెపల్లి కృష్ణమోహన్‌రెడ్డి, ఎడ్ల మొగిలి, ఎడ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో సిబ్బంది కొరతపై దృష్టి పెట్టాలి

అదనపు కలెక్టర్‌కు బీజేపీ ఫ్లోర్‌లీడర్ వినతి

జనగామ, జూలై 9 (నమస్తే తెలంగాణ) : జనగామ మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న అవసరాలకు తగినట్లు అధికారులు, సిబ్బంది లేక సకాలంలో పనులు జరగక ప్రజలకు అసౌకర్యం నెలకొందని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా తెలిపారు. ఈ విషయమై మంగళవారం అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్‌లో డీఈ వారానికి ఒక రోజు, ఏఈ వారానికి మూడు రోజులు మాత్రమే పనిచేస్తున్నారని, దీంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదన